# EXTENSION LECTURE 2019-20




తేది: 11-11-2019
ప్రభుత్వ డిగ్రీ కళాశాల – మహబూబాబాద్
తెలుగు విభాగం


తేది: 11-11-2019
ప్రభుత్వ డిగ్రీ కళాశాల – మహబూబాబాద్
తెలుగు విభాగం

Famous Telugu Poet Kythikala srushtikarha ,Govt teacher , Sri Goskula Ramesh, delivered an extension lecture on 11/11/19

Topic : Nuthana Kavitha Prakriya – Kythikalu : vishleshana

## తెలంగాణ భాషకు ప్రాధాన్యత కోసమే 'కైతికాలు'



కవి రమేశ్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ పరమేశ్, తదితరులు

**హుజూరాబాద్ టౌన్:** తెలంగాణ ప్రజల భాషకు మరింత ప్రాధాన్యత తీసుకురావడానికే 'కైతికాలు' సృష్టించినట్లు ప్రముఖ కవి, రచయిత, 'కైతికాల' సృష్టికర్త పట్టణానికి చెందిన గోస్కుల రమేశ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో నూతన కవితా ప్రక్రియ 'కైతికాలు- విశ్లేషణ' అంశంపై విస్తృతోపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైతికాల ప్రక్రియ గురించి వివరించారు. ఇప్పటి వరకు వందల మంది కవులు ఈ ప్రక్రియను కొనసాగిస్తూ రచనలు చేశారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ గొడిశాల పరమేశ్ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థియైన గోస్కుల రమేశ్ 'కైతికాలు' సృష్టించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపన్యాసకుడు ఎస్ మధు, వైస్ ప్రిన్సిపాల్ వై దేవరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింహారెడ్డి, ఏటీపీ రవీందర్, గ్రంథపాలకుడు కిశోర్‌కుమార్ ఉన్నారు.

## కాలేజీలో విస్తృతోపన్యాసం

**హుజూరాబాద్, వెలుగు :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో విస్తృతోపన్యాసం జరిగింది. ప్రముఖ కవి, రచయిత గోస్కుల రమేష్ కొత్త కవిత ప్రక్రియ కైతికాలు విశ్లేషణ అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ దేవదాస్, మూర్తి, నాగపరమేశ్వరాచారి, సమ్మయ్య, రాజ్‌కుమార్, రమేష్, శ్యామాలాదేవి, స్వరూపరాణి, శ్రీధర్ ఉన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సైదాపూర్, వెలుగు:** మండలంలోని దుద్దెనపల్లిలో సోమవారం వరిధాన్యం కొనుగోలు

# కవితా ప్రక్రియపై విస్తృతోపన్యాసం

**హుజూరాబాద్ పట్టణం, న్యూస్‌టుడే:** హుజూరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ గొడిశాల పరమేశ్ అధ్యక్షతన సోమవారం కవి, రచయిత గోస్కుల రమేశ్ నూతన కవితా ప్రక్రియ కైతికాలు- విశ్లేషణపై విస్తృతోపన్యాసం చేశారు. తెలంగాణ ప్రజల భాషకు ప్రాధాన్యతను ఇస్తూ కైతికాలు సృష్టించినట్లు వివరించారు. ఎంతో మంది కవులు సామాజిక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక అంశాలను దృష్టిలో ఉంచుకుని కైతికాలను అనేక మంది రచిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కళాశాల తెలుగు విభాగం ఉపన్యాసకుడు మధు, వైస్ ప్రిన్సిపల్ దేవదాస్, మూర్తి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.